

# ఇంటింటికి మన కందుల

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844

ఏప్రియల్ : 23 మంగళవారం సంపుటి : 28 సంచిక : 86

## జనసంద్రంగా మారిన మార్కాపురం

### - మండుటెండలను లెక్క చేయని అభిమానులు



అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం పట్టణం సోమవారం జనసంద్రంగా మారింది. ఉదయం 10 గంటలకే కాలేజీ రోడ్ జనంతో కిటకిటలాడింది. 10.30 గంటలకు నామినేషన్ ర్యాలీ ప్రారంభం కావాల్సి ఉండగా, మధ్యాహ్నం 12 గంటలకు ర్యాలీ ప్రారంభం అయింది. మండుటెండలను సైతం లెక్కచేయకుండా వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రోడ్ల మీద వేచి ఉన్నారు.ముందుగాపట్టణంలోని జవహర్ నగర్ కాలనీలోని అన్నా నివాసంలో సర్వమత ప్రార్థన లు నిర్వహించారు.



2 లో

## చంద్రశేఖరుడు అందరివాడు



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం:వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా బరిలో నిలిచిన తాటిపర్తి అందరివాడని ఆయన గెలుపొందితే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందని తాటిపర్తి కుటుంబ సభ్యులు అన్నారు. బరి లో నిలిచిన తాడిపత్రిని గెలిపించాలని పార్లమెంట్ సభ్యులుగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరుతూ తాటిపర్తి కుటుంబీకులు ప్రచారాన్ని నిర్వహించారు. పట్టణంలోని ఎన్జీవో కాలనీ, ఇతర ప్రాంతాలలో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాటిపర్తి బాధ్యతలు స్వీకరించిన అతి తక్కువ సమయంలోనే ప్రజల్లో మన్ననలను పొందారన్నారు. నాయకుడు అనే వారు ప్రతి ఒక్కరికి ఆదర్శవంతంగా నిలుస్తాడని ఆత్మీయతే తాటిపర్తి నైజమని ప్రతి ఒక్కరి సమస్యలు పరిష్కరించడానికి ఆయన రాజకీయాలలో అడుగిడారని ఈ సందర్భంగా వారు అన్నారు.

నాయకులు వస్తుంటారు పోతుంటారు కానీ ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించే వారిని నాయకుడు అంటారని ఆయనకు వెన్నతో పెట్టిన విద్య అని వారు తెలిపారు. ఆపదలలో ఉన్న వారిని ఆదరిస్తూ

2 లో

## 19వ వార్డు లో ఇంటింటికి మన కందుల



3 లో

## కాంగ్రెస్ అభ్యర్థిగా బూదాల నామినేషన్




3 లో

# ఇంటింటికి మన కందుల

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,పొదిలి: మండలంలోని గోగినేనివారిపాలెం గ్రామం లో ఇంటింటికి మన కందుల ఎన్నికల ప్రచార కార్యక్రమం సోమవారం నిర్వహించారు. మార్కాపురం నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి తనయుడు కందుల విష్ణుష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి ని,ఒంగోలు పార్లమెంట్ కూటమి ఉమ్మడి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి ని గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో పొదిలి మండలం తెలుగుదేశం నాయకులు, గోగినేనివారిపాలెం పంచాయతీ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# జనసంద్రంగా మారిన మార్కాపురం

మొదటి పేజి తరువాయి

నిర్వహించారు.అనంతరం అన్నా నివాసము మొదలుకొని సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించిన ర్యాలీలో పార్టీ శ్రేణులు, యువత భారీగా పాల్గొన్నారు.నామినేషన్ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి,ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజే సుధాకర్ బాబు, గిద్దలూరు వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జున రెడ్డి కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, మునిసిపల్ ఛైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ షంషీర్ అలీబేగ్, రాష్ట్ర నాయకులు వెన్న హనుమా రెడ్డి, డాక్టర్ కనకదుర్గ, పలు మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# చంద్రశేఖరుడు అందరివాడు

మొదటి పేజి తరువాయి

వారి సమస్యలను తన సమస్యలు వలే భావిస్తూ కేవలం రెండు మూడునెలల కాలంలోనే నియోజకవర్గంలో ప్రజలమన్నలను పొందిన ఏకైక అభ్యర్థి తాటిపర్తి మాత్రమే అన్నారు. ఆయనను ఆశీర్వదించి గెలిపించాలని అన్నారు. ఒక్కసారి ఆయనకు అవకాశం కల్పిస్తే శాశ్వత సమస్యలకు పరిష్కారం తెలుపుతారని ఈ సందర్భంగా వారు ఓటర్లకు తెలిపారు. అనంతరం ఆయా ప్రాంతాల్లోప్రతి గృహాన్ని సందర్శించారు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్, జెడ్పిటిసి చేదురి విజయభాస్కర్, సర్పంచ్ రామావత్ అరుణాబాయి లతోపాటు తాటిపర్తి సోదరుడు సుధాకర్ ఆయన కుటుంబీకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి గా సైదా నామినేషన్



అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ సైదా సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఇండియా కూటమి తరపున నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బాలనాగయ్య, సిపిఐ నాయకులు అందె నాసరయ్య, ఆప్ నాయకులు సుదర్శన్ పాల్గొన్నారు.

# జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థుల విజయకేతం




అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: పదవ తరగతి ఫలితాల లో యర్రగొండపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. పరీక్ష కు హాజరు అయిన విద్యార్థులు 91 మంది కాగా, వీరిలో ఉత్తీర్ణులైన వారు 82 మంది. ఉత్తీర్ణతా శాతం 90 అని,పాఠశాల ప్రథమ స్థానం 571 మార్కులతో షేక్ మెహతాబ్,ద్వితీయ స్థానం 554 మార్కులతో గుంటూరు గాయత్రీలు సాధించారు హవిద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు వి. పిచ్చిరావు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.

# 10 ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

**మండలంలో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన మీర్జపేట, తర్లుపాడు, కలుజువ్వలపాడు**










అగ్ని న్యూస్,తర్లుపాడు: మండలంలో మొత్తం 387 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా 337 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మీర్జపేట విద్యార్థి నపీర్ల హసీనా 567 మార్కులతో మండల ప్రథమ స్థానంలో నిలవగా, తర్లుపాడు విద్యార్థిని నక్కా హర్ష 566 మార్కులతో మండలం ద్వితీయ స్థానం లో నిలిచింది. కలుజువ్వల పాడు కు చెందిన హేమ వర్షిణి 563మార్కులతో మూడవ స్థానం లో నిలిచింది. పోతలపాడు విద్యార్థిని డి సమీరా 520 మార్కులతో నాలుగవస్థానంలో నిలిచింది. తర్లుపాడు 71మందికి 70మంది, చెన్నారెడ్డి పల్లి 21మందికి 19 మంది,తుమ్మలచెరువు 53 మందికి 44 మంది, మీర్జపేట 47 మందికి 41 మంది, పోతలపాడు 56మందికి51మంది, కలుజువ్వలపాడు 60మందికి 53మంది,తాడివారిపల్లి 25మందికి 17మంది, లూథరన్ పాఠశాల 18మందికి 15మంది,కాస్తూరిభపాఠశాల 36 మందికి 33మంది ఉత్తీర్ణత సాధించారు. పరీక్ష ఫలితాలలో రాణించిన మీర్జపేట విద్యార్థిని హసీనాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ అభినందించారు.తర్లుపాడు పాఠశాల విద్యార్థులను 500 పైగా వచ్చిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మత్తోజు సుధాకర్ బాబు మండలం రెండవ స్థానం సాధించిన హర్ష ను అభినందించారు.కలుజువ్వలపాడు విద్యార్థిని హేమ వర్షిణికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

# 10 ఫలితాలలో వాసవి విద్యానికేతన్ ప్రభంజనం




అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం లోని వాసవి విద్యానికేతన్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాలల్లో సత్తా చాటారు.పదవ తరగతి ఫలితాలలో వాసవి విద్యానికేతన్ విద్యార్థికి 590/600 మార్కులతో ముందంజ లో నిలిచింది. నూటికి నూరు శాతం ఉత్తీర్ణతతో పాఠశాల విద్యార్థులు రికార్డు సృష్టించినట్లు రంగయ్య తెలిపారు. 500 పై మార్కులు 15 మంది, 400 కు పై మార్కులు 32 మంది సాధించారని, 590 మార్కులు సాధించిన తాటి శివాంజనేయులు (హాల్ టికెట్ నం.2417124326) ను ప్రిన్సిపల్ రంగయ్య,ఎఓ రంజిత్ కుమార్ పుష్ప గుచ్ఛం తో సత్కరించి అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయినీఉపాధ్యాయులు అందరు మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారువంద శాతం ఉత్తీర్ణత సాధించడం మా ప్రత్యేకత అని కందెపు రంగయ్య తెలిపారు.

## 19వ వార్డు లో ఇంటింటికి మన కందుల

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం పట్టణంలోని 19 వ వార్డులో ఇంటింటికి మన కందుల ఎన్నికల ప్రచారం మార్కాపురం నియోజకవర్గ తెలుగుదేశం జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి సతీమణి కందుల వసంత లక్ష్మి, జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి ని,ఒంగోలు పార్లమెంట్ కూటమి ఉమ్మడి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి ని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం నాయకులు, జనసేన నాయకులు, బిజెపి నాయకులు, తెలుగు మహిళలు, 19 వ వార్డు నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థిగా బూదాల నామినేషన్

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా భూదాల అజితారావు సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ర్యాలీగా బయలుదేరి స్థానిక ఆర్ ఓ కార్యాలయంలో ఆర్వో శ్రీలేఖకు తమ నామినేషన్ పత్రాలను అందజేశారు. నామినేషన్ అనంతరం ఆమె మాట్లాడుతూ భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీకి మాత్రమే అన్నారు రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే, ప్రత్యేక హెూదా రావాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న అధికార విపక్ష పార్టీలు ప్రజలను నిత్యం మోసగిస్తున్నాయని ఆమె ఆరోపించారు. రాష్ట్రం తిరిగి అభివృద్ధి చెందాలన్న ప్రజల సమస్యలు తీరాలన్న కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడితేనే అది సాధ్యమవుతుందని ఆమె తెలియజేశారు. ప్రతి ఒక్కరూ రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఆమె కోరారు.

## 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో వాసవి విద్యానికేతన్ జయభేరి



అగ్ని న్యూస్, కంభం:కంభం పట్టణంలోని వాసవి విద్యాసంస్థలలో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో పివి రాంచరణ్ 595 మార్కులతో స్టేట్ రికార్డుసాధించాడు. ఫస్ట్ డివిజన్లో ఉత్తీర్ణులైన విద్యార్థులు 214 మంది, 590 పైగా మార్పులు సాధించిన 7 విద్యార్థులు, 580 పైగా మార్పులు సాధించిన విద్యార్థులు 28 మంది, 550 మార్కులు సాధించిన విద్యార్థులు15 మంది ,500 పైగా సాధించిన విద్యార్థులు 147 మందికి వచ్చినట్టు కళాశాల యాజమాన్యం తెలియజేశారు. వాసవి విద్యాసంస్థలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి, విద్యార్థిని కళాశాల కళాశాల చైర్మన్ గోళ్ల బాబు (సుబ్బరత్నం) అభినందించారు. కరస్పాండెంట్ గొళ్ళ కల్పన విద్యార్థులను సన్మానించారు.

## ఎన్నికల నియమావళిపై ప్రజల్లో అవగాహన కల్పించిన పోలీసులు



అగ్ని న్యూస్,బేస్తవారిపేట: ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఎటువంటి చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు ఏ ఒక్కరూ పాల్పడవద్దని మండల కేంద్రంలోని హై స్కూల్ బజారులో ఎస్ఐ నరసింహారావు ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఎలక్షన్ నియమావళి అవగాహన సదస్సులో సబ్ ఇన్స్పెక్టర్ బి.నరసింహా రావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ కోటయ్య లు మాట్లాడుతూ సామాజిక మాధ్యమా లను వేదిక చేసుకుని వ్యక్తిగతంగా కానీ, రాజకీయంగా కానీ, విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఇరు పార్టీల అభిమానులు ఎవ్వరూ కూడా ప్రవర్తించరాధని, ఒకవేళ ప్రవర్తిస్తే వారి మీద చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అలానే యాభై వేలకు మించి నగదు తీసుకు వెళ్ళేటప్పుడు తప్పనిసరిగా నగదుకు సంబంధించిన పత్రాలు ఉండాలని లేని పక్షంలో ఆ నగదుని సీజ్ చేస్తావన్నారు. అలానే గ్రామాల్లో ఎక్కడైనా గొడవలు అల్లర్లకు ఎవరూ పాల్పడవద్దని, ఒక వేళ ఎక్కడైనా గొడవలు జరిగితే స్థానిక పోలీస్ స్టేషన్ లో సమాచారం అందజేయాలని కోరారు. అలానే ప్రతి ఒక్కరూ పోలీసులకు,అధికారులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై బి.నరసింహా రావు, సిఐ రామకోటయ్య తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

## 10 ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలతో జడ్ పి బాలుర పాఠశాల



అగ్ని న్యూస్, మార్కాపురం: చక్కటి కృషితో, సమగ్ర విధానంతో అంకితభావం కల ఉపాధ్యాయుల అకుంఠిత దీక్షతో, విద్యార్థుల అచంచల పట్టుదలతో పదవ తరగతి పరీక్షలనందు అత్యుత్తమ ఫలితాలు సాదించడం మార్కాపురానికే గర్వకారణం అని బాలుర ఉన్నత పాఠశాల మార్కాపురం ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్ర శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 254 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవగా అందులో 217 మంది విద్యార్థులు పాసయ్యారని. ఒవరాల్ గా 85.4%..ఇంగ్లీషు మీడియంలో 97% శాతం..128 మంది విద్యార్థులు మొదటి శ్రేణిలో పాసయ్యారని తెలిపారు. 571 మార్కులతో జి.రంగశివ నాయుడు పాఠశాల స్థాయిలో ప్రథమంగా నిలవగా, 567 మార్కులతో మహమ్మద్ ఆలీ, ద్వితీయ స్థానాన్ని..నరవరాజు 560 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారని, 500 పైన 21 మంది విద్యార్థులు, 400 మార్కుల పైబడి 66 మంది సాధించడం సంతోషకరం అని ఆయన పేర్కొన్నారు. పాఠశాల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన జి.రంగశివ నాయుడు ను వారి తల్లి తండ్రులను పాఠశాల ఉపాధ్యాయులు.. సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy


V GROW
DEVELOPERS
సిరి క్షేత్రం
గజం కేవలం
746/-
రూపాయిలు మాత్రమే
తక్కువ పెట్టుబడి.. ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...
60 ఎకరాల విస్తీర్ణంలో
మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల
కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్
మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822
30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని
కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.
కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ,
దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)